

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శనివారం | నవంబర్ 18 2023 | www.navatelangana.com

అంధకారంలో దోమ ఆస్పత్రి

- కరెంట్ ఉండదు.. వైద్యం అందదు..
- వైద్య సేవలకు వస్తే... ఆస్పత్రి సిబ్బంది స్పందించరు..?
- ఆస్పత్రిలో రాత్రి అయితే దోమల బెడద
- పాములు, తేళ్లు వస్తున్న వైనం
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులు
- పట్టించుకోని ప్రభుత్వ వైద్యాధికారులు



దోమ ప్రభుత్వ ఆస్పత్రి అంధకారంలో విలవిలలాడుతోంది. కరెంట్ లేక.. సరైన వైద్యం అందక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టార్చిలైట్లు, సెల్‌ఫోన్ లైట్లే దిక్కు అవుతున్నాయి. ఆస్పత్రి సిబ్బంది సైతం సకాలంలో స్పందించడం లేదు. చొరవ చూపాల్సిన వైద్యాధికారి పట్టించుకోవడం లేదు. దాంతో రోగులు అవస్థలు పడాల్సి వస్తోంది. ఈ ఘటన దోమ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..



2లో...
నవతెలంగాణ-దోమ



పీఓలు, ఏపీఓలకు రెండవ విడత శిక్షణ

- వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ఎన్నికల విధుల నిర్వహణకు కేటాయించిన పిఓలు, ఏపీఓలకు మూడు రోజుల పాటు మాస్టర్ ట్రైనర్లతో రెండవ విడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రైనింగ్ నోడల్ అధికారి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, మాస్టర్ ట్రైనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21, 22, 23 తేదీలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో వికారాబాద్ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ సిబ్బంది పిఓలు, ఏపీఓలకు రెండవ విడత శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. అలాగే ఎన్నికల విధులు

మిగతా 2లో...

కమ్యూనిస్టుల నాయకత్వంలోనే ఇబ్రహీంపట్నం సమగ్ర అభివృద్ధి

- సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలి
- పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జయలక్ష్మి
- ఇబ్రహీంపట్నంలో ఇంటింటి ప్రచారం

8లో...

ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు న్యాయం

- ఇచ్చిన మాటలు బీఆర్ఎస్ నిలబెట్టుకోలేదు
- అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు, కొడంగల్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి
- కొడంగల్ నియోజకవర్గంలో ప్రచారం



వార్త మెయిన్ పేజీలో...

కాంగ్రెస్‌వన్నీ బూటకపు మాటలే..



- కర్నాటకలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో ఏం చేస్తుంది?
- తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వని ప్రధాని మోడీ
- మరోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్‌దే అధికారం
- మహేశ్వరం గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

4లో...

రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగ ఖాళీలు

- భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలం
- ఉపాధి కూలీలకు డబ్బులు ఇవ్వలేని దుస్థితి
- ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడడంలో బీజేపీ విఫలం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.భూపాల్
- యాచారం మండలంలో ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్య ప్రచారం



నవతెలంగాణ-యాచారం

రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, వీటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.భూపాల్ అన్నారు. యువతకు ఉద్యోగాలు రాక అల్లాడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. శుక్రవారం యాచారం మండలంలో ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని చింతపట్లలో ప్రచార ర్యాలీ ప్రారంభమైంది. అక్కడి నుంచి నల్లవెల్లి, మాల్, పాత మహల్, కొత్తపల్లి, తక్కళ్లపల్లి, మేడిపల్లి, నానక్‌నగర్, తాడిపర్తి, కుర్మిద్ద, సింగారం, నంది వనపర్తి, చిన్న తుండ్ల గ్రామాల్లో ప్రచారం కొనసాగింది. ఈ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ప్రచార బృందానికి ప్రజల బ్రహ్మరథం పట్టారు. ఈ ప్రచారంలో భూపాల్ పాల్గొని మాట్లాడారు..

మిగతా 2లో...

ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ ఎస్

● పార్టీ మండల అధ్యక్షులు కె. చంద్రారెడ్డి

నవతెలంగాణ-శంషాబాద్



మండలంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నది. శుక్రవారం మండల పరిధిలోని అల్లికోల్ తాండా, ఎర్ర కుంట తాండా, షాపూర్ తాండాల లో కారు గుర్తుకు ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహిం చారు. ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నీరటి తన్వి రాజు ముదిరాజ్ గారితో కలిసి పార్టీ మండల అధ్యక్షులు చంద్రారెడ్డి మాట్లాడారు.. రాష్ట్రంలో బీఆర్ఎస్దే మూడోసారి అధికారం అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోలో పొందుపరిచిన పథ కాలు ప్రజలకు అందుతాయని తెలిపారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అన్నారు. రాజేంద్రనగర్ ముద్దుబిడ్డ టి. ప్రకాష్గౌడ్ నాలుగోసారి ఎమ్మెల్యేగా లక్ష మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి మంత్రి కూడా అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు తప్పకుండా ప్రకాశ్గౌడ్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోహన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మోహన్రావు, సర్పంచ్ రేణుకా రాజు ఎంపీటీసీ సభ్యులు కొడవాత్ సరితారవీందర్, గుడాల క్రిష్ణయ్యగౌడ్, ఉప సర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ ఉమ్లా, మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్య నారాయణగౌడ్, గ్రామ వార్డు సభ్యులు రాంబాబు, మాను, శేఖర్, వరలక్ష్మీ, గ్రామకమిటీ అధ్యక్షులు హేమ్లా నాయక్, రూప్లా నాయక్, శంకర్ నాయక్, కిషన్ నాయక్, గోపాల్ నాయక్, భాస్కర్ లక్ష్మణ్, మనీష్ పాల్గొన్నారు.



శంషాబాద్ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-శంషాబాద్

నిరుద్యోగ యువతీ యువకులు వివిధ స్వయం ఉపాధి కోర్సులలో వృత్తి నైపుణ్య శిక్షణ పొందుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఈ. వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శంషాబాద్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఉన్న భవనంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం కొనసాగుతున్నది. నిరుద్యోగు లైన యువతీ యువకులు స్వయం ఉపాధి పొందడం కోసం వృత్తి నైపుణ్యా శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ కేంద్రంలో బ్యూటీషి యన్, ఫ్యాషన్ డిజైనింగ్/ టైలరింగ్ ఎమ్మెస్ ఆఫీస్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. బ్యూటీషియన్ ఫ్యాషన్ డిజైనింగ్/ టైలరింగ్ కోర్సులకు మూడు నెలల శిక్షణకు గాను రూ. 1500 ఎమ్మెస్ ఆఫీస్ కోర్సుకు రూ.1000 రుసుం చెల్లించాలని సూచించారు. ఏడవ తరగతి నుంచి పదో తరగతి ఆపైన విద్యా అర్హతలు కలిగిన వారు అర్హులని తెలిపారు డిసెంబర్ ఐదో తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత సెట్విన్ సంస్థ ద్వారా పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు శిక్షణ కేంద్రంలో నేరుగా లేదా మొబైల్ నంబర్ 9440788502 ద్వారా సంప్రదించాలని కోరారు.

చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-శంషాబాద్



చెరువులో మునిగి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రషీద్ గూడ గ్రామ రెవెన్యూలో గల చామ చెరువులో సుమారు 35-40 ఏండ్లున్న గుర్తుతెలియని వ్యక్తి నీటిపై తేలియాడుతూ మరణించి ఉన్నా డు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడు టీ షర్ట్, ప్యాంటు ధరించి ఉన్నాడు. చెరువులో పడి 3,4 రోజులు కావడంతో గుర్తు పట్టలేనంతగా ముఖం కుళ్లిపోయింది. దీంతో శవాన్ని స్వాధీనం చేసు కొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగ ఖాళీలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో చదువుకున్న 30 లక్షల యువతకు ఉ ద్యోగాలు రాలేదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుండా నిరుద్యోగులను మోసం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో పనిచే స్తున్న అంగన్వాడీ, ఆశావర్కర్లు, ఐకేపీ ఉద్యోగులు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామపంచాయతీ వర్కర్లకు సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. తెలంగాణలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడడంలో బీజేపీ పూ ర్తిగా విఫలమ యిందని ఆరోపించారు. పేదల అకౌంట్లో ఎన్నికల సందర్భంగా డబ్బులు జమ చేస్తామని చెప్పిన బీజేపీ ఆ డబ్బులు జమ చేయకపోగా.. కార్పొరేట్లకు రు ణాలు మాఫీ చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు విపరీతంగా నిత్యావసర వస్తువుల ధరల ను పెంచి పేదల నడ్డి విరిచాయని మండిపడ్డారు. ప్రజల ను మోసం చేసిన బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. నిత్యం పేదల పక్షాన నిలిచే ఎర్రజెండా అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఎర్రజెండా ఉన్నంతకాలం పేదల పక్షాన,



కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడుతుందని తెలిపారు.

15 ఏండ్లలో పేదలకు ఇండ్లు ఇవ్వలేని ఎమ్మెల్యే కిషన్రెడ్డి : సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 15 ఏండ్లుగా స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి ఒక్క పేదవాడికి ఇల్లు ఇవ్వలేదని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య అన్నారు. రేషన్ కార్డుల కోసం పేదలు పదేండ్లుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. నియోజకవర్గానికి పీజీ, ఒకేషనల్ కాలేజీ తీసుకురావడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యా రని అన్నారు. స్థానికంగా చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి ఉందన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల కో సం రాష్ట్రం ఏర్పడితే కేవలం ఒక సీఎం కేసీఆర్ కుటుంబమే లాభపడిందన్నారు. ఫార్మా పేరుతో స్థానిక ఎమ్మెల్యే రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఈసారి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రె డ్డిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీరు కూడా ఇదే విధంగా ఉంద న్నారు. అంతకుముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. తన ప్రచార సందర్భంగా ఓటర్లంతా ఎర్రజెండాను చూసి మురిసిపోతున్నారని తెలిపారు. అందుకే ఈసారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఎల్లప్పుడూ ఎర్రజెండా పేదల పక్షాన నిలబడుతుందని ఆయన భరోసానిచ్చారు. అంతకుముందు చింతపట్లలో పార్టీ కార్యాలయం ప్రా రంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మండల కమిటీ సభ్యులు పి. అంజయ్య, పెండ్యాల బ్రహ్మయ్య, నానక్నగర్ సర్పం చ్ దంతుక పెద్దయ్య, ఉప సర్పంచ్ కావలి జగన్, ఆ లంపల్లి జంగయ్య, చందు నాయక్, ముచ్చర్ల లాజర్, పీఎన్ఎం కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



అంధకారంలో దోమ ఆస్పత్రి

(మొదటి పేజీ తరువాయి)

దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన గార్లపల్లి నర్సింహులు తన కుమార్తె హరిత డెలివరీ ఉందని ఉదయాన్నే దోమ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చాడు. అయితే మధ్యాహ్నం తర్వాత ఆమె డెలివరీ కాగా, ఆస్పత్రి వైద్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రిలోనే ఉండాలని సూచించారు. కానీ ఆస్పత్రిలో దోమల బెడద తీవ్రంగా ఉంది. రాత్రి సమయంలో విద్యుత్ కూడా పనిచేయడం లేదు. ఫ్యాన్లు, లైట్లు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బాధితులు ఆస్పత్రిలో ఉన్న సిబ్బందిని విద్యుత్ ఎందుకు లేదని ప్రశ్నిస్తే ఉన్న రూంలోకి వెళ్లి సర్దుబాటు చేసుకోవాలని చెప్పారు. లైట్లు, ఫ్యాన్లు లేక ఆస్పత్రిలో ఉన్న బాలింతలు, రోగులు నానా అవస్థలు పడుతున్న వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు

దోమ ప్రభుత్వ ఆస్పత్రికి నిత్యం ఆయా గ్రామాల నుండి రోగులు ఆస్పత్రికి వస్తుంటారు. అయితే ఆస్పత్రి లో విద్యుత్ సౌకర్యం సక్రమంగా లేక రాత్రి వేళల్లో టార్చిలైట్లు, సెల్ఫోన్ లైట్లతో వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని ఆయా గ్రామాల రోగులు మండిపడుతు న్నారు. సాయంకాలం అయితే చాలు దోమల బెడద ఉంటుందని వాపోయారు. దీంతో రాత్రి అయితే చాలు పాములు, తేళ్ల వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు ఆస్పత్రిలో విద్యుత్ సౌకర్యం లేదని తెలిసినా పట్టించుకోవడం లేదని రోగులు ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి ఆస్పత్రిలో విద్యుత్ సౌకర్యం కల్పించి, రోగుల ఇబ్బందులు తొలగించేలా చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

యువత చూపు బీఆర్ఎస్ వైపు

● ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

యువత చూపు బీఆర్ఎస్ వైపు ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు యువకులు పార్టీ నాయకులు అదిల్ పటేల్ ఆధ్వర్యంలో 200 మంది పార్టీలో చేరా రు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ యువత పెద్దమొత్తంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చు కోవడం చాలా సంతో షకరమైన విషయమ న్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్య నాయ కులు అస్లాం, సఫరాజ్, షేక్ మసూద్, అబ్దుల్ మన్నన్, యసీన్, ఫిరోజ్, అక్బర్, సమీర్ , యూ సఫ్, యాసీన్, అమీర్, జమీర్, ఆయుజ్, ఇర్ఫా న్, లతీఫ్ ఖాన్, సలీం, ఇమ్రాన్ఖాన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అఖిల్ పటేల్, ఎండి. ఇబ్రహీం, దీపిక్ పాల్గొన్నారు.



పీఓలు, ఏపీఓలకు రెండవ విడత శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్న సిబ్బందికి ఇక్కడే పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సదుపాయం కల్పించాలని సూచించారు. శిక్షణా తరగతులు నిర్వహించేందుకు ఐదు గదులను, పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు ఐదు గదులను కేటాయించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ సమయంలో అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు గదులను పరిశీలించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, ట్రైనింగ్ నోడల్ అధికారి, ఎంపీడీవో సత్తయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, మర్పల్లి తహసీల్దార్ గణేష్, వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

లక్ష మెజార్టీతో ప్రకాష్గౌడ్ గెలుపు ఖాయం

● బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్కు కంచుకోట అని, ఈసారి లక్ష మెజార్టీతో ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ గెలుపు ఖాయమని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు. శుక్రవారం ప్రకాష్గౌడ్కు మద్దతుగా మా జీ కౌన్సిలర్ వెంకటేష్ తో కలిసి బాబుల్రెడ్డి నగర్ బస్తీలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. బస్తీలో అనేకమంది కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పొందారని వారందరూ ఇప్పుడు ప్రకాష్గౌడ్ భారీ మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్తోనే సాధ్యం అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చెప్పే మో సపూరిత వాగ్దానాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని అ న్నారు. ఈ ప్రచారంలో హనుమంతు, కిష్టప్ప, కిషోర్, కిరణ్, సందీప్, అశోక్, సాయి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

శివరాంపల్లిలో ప్రచారం :

రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శివరాంపల్లి బస్తీలో ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి, రా ష్ట్రంలో సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించి బీఆర్ఎస్కు ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో జీవన్ దాస్, ప్రభాకర్రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE M A C T
II ADDL. DISTRICT JUDGE
AT WARANGAL
O.P. NO. 36 OF 2023

Between:
Muppidi Shyamsunder Reddy ...Petitioners
And
B. Rajender and others ...Responents

To
R-1.Rajender, S/o. Satyanarayana, aged Major, Occupation Driver of crime Vehicle, R/o H.No.2-56, Anneboinapally Mandal, Ranga Reddy District
R-2. K.Yadi Reddy, S/o. Neela Reddy, aged Major, Occu: owner of the crime Vehicle, R/o. H.No.4-9-748, Plot Lecturers Colony, Hayath Nagar, Ranga Reddy District -501505

Please take notice that the above Petitioners filed OP for Grant of Compensation against the Respondents Where in You are R.No.1 and R 2. Please Attend before the Hon'ble Court on 21-12-2023 At 10.30 AM in Person or Through an Advocate otherwise you will be set exparte.

// By order of the Hon'ble Court //

P. NAGESH
Advocate
Hanamkonda
Date: 17-11-2023 9849009396

IN THE COURT OF THE M A C T
I ADDL DISTRICT JUDGE
AT HANAMKONDA
O.P. NO. 310 OF 2022

Between:
Musinipally Mohan Das, ...Petitioners
And
D. Dilleshwar Rao, and others ...Responents

To.
R-1.D.Dilleshwar Rao, S/o Madhava Rao aged Major, Occupation Driver of the crime Vehicle, R/o H.No.13/13, Rajeev Groha Kalpana, Kuntloor, Hayathnagar, Ranga Reddy District-501505.
R-2. Madhava Rao, S/o Venkat Rao aged Major, Occupation owner of the crime Vehicle R/o H.No.13/13, Rajeev Groha Kalpana, Kuntloor, Hayathnagar, Ranga Reddy District-501505.

Please take notice that the above Petitioners filed OP for Grant of Compensation against the Respondents Where in You are R.No.1 and R 2 Please Attend before the Hon'ble Court on 1-12-2023 At 10.30 AM in Person or Through an Advocate otherwise you will be set exparte.

//By order of the Hon'ble Court//

P. NAGESH
Advocate
Hanamkonda
Date: 17-11-2023 9849009396

డాక్యుమెంటు పోయినది

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేను అనగా పల్లి సత్యనారాయణరెడ్డి తండ్రి (Late) పల్లి వెంకట్‌రెడ్డి R/o. H.No. 8-4-300/3, 3/1, 3/A, Flat No. 3208 IInd Floor, వాసవి బృందవనం, ఎర్రగడ్డ, సనత్ నగర్, హైదరాబాద్. తేది : 09-01-2023 రోజున నేను నా బైక్‌పై సనత్‌నగర్ నుంచి నార్సింగ్ వెళుతున్న సమయంలో నా యొక్క ఫ్లాట్‌కు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు డాక్యుమెంట్ నెం. 8253/2000 పోయినవి. (షెడ్యూల్ ప్రాపర్టీ : Survey No.44/1, Plot No.1089, 300 Sq Yds, Miyapur, SRO- Rangareddy, EAST : Plot No.1090, WEST: Plot No.1088, SOUTH: Wide Road, North : Plot No.1066) కావున డాక్యుమెంట్లు ఆచూకీగాని మరియు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

ఇట్లు
పల్లి సత్యనారాయణరెడ్డి
H.No. 8-4-300/3, 3/1, 3/A,
Flat No. 3208 IInd Floor,
వాసవి బృందవనం, ఎర్రగడ్డ,
సనత్‌నగర్, హైదరాబాద్
సెల్ :**9505692577**



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సీపీఐ(ఎం) పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. శుక్రవారం చింతపట్లలో ప్రారంభమై నల్లవెల్లి, మాల్, కొత్తపల్లి, మేడిపల్లి, నాన క్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ద, సింగారం, నందివలపర్తి, చిన్న తుండ్ల గ్రామాలలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య ఎన్నికల ప్రచార ర్యాలీ కొనసాగింది. పార్టీ మహిళా కార్యకర్తలు అభ్యర్థికి కుంకుమ బొట్టుతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.సీపీఐ(ఎం) జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కళాకారుల పాటలు ఓటర్లను ఆకట్టుకున్నాయి.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE YADADRI BHUVANAGIRI DISTRICT AT: BHUVANAGIRI
G.W. O.P NO 13 OF 2023

Between:-
1. Nomula Kundan Reddy, S/o Nomula Upender Reddy, Aged about 9 years, occ: being minor Rep by his Mother, Smt. Nomula Shilpa @Mekala Shilpa,
2. Smt. Nomula Shilpa @Mekala Shilpa W/o Nomula Upender Reddy aged about 34 years, occ: House wife, R/o H.No.1-3-30, Kothapet Village, Saroor Nagar, Hayathnagar, GSI (sr) Bandlaguda, Ranga Reddy District-500068 ....Petitioners

AND

All Concerned ... Respondents

Notice to All concerned:
It is to bring to the notice of general public that above named Petitioner No.2 by name Smt. Nomula Shilpa @Mekala Shilpa, who is mother and natural guardian of her minor children by Nomula Kundan Reddy, aged about 9 years, filed a petition before the Hon'ble to Principal District Judge, at.Bhuvanagiri, Yadadri Bhuvanagiri District permit them to execute sale Deed on behalf of her minor child in respect of his below mentioned schedule property, as such if anyone having what-so-ever may raise the objection before the Hon'ble Principal District Judge, at.Bhuvanagiri, Yadadri Bhuvanagiri District on.11.12.2023 either in person or through Advocate, failing which the matter will be decided as per law.

SCHEDULE OF PROPERTY
All that that the piece and parcel of Agricultural Land admeasuring Ac.2.20 gts,Survey No.307/అ, situated at. Pillaipally Village and G.P, Bhoodan Pochampally Mandal, Yadadri Bhuvanagiri District and bounded as follows,North :- Agricultural Land of Kudumula Yadi Reddy.South :- Way.East :- :- Vendor's Agricultural Land.
West :- Agricultural Land D. Rajeshwar Rao.

(BY ORDER OF THE COURT)
T. SREENIVASA REDDY ,Advocate
Off: 3-11-467/NR, Shivaganga Colony, L.B.Nagar, Hyderabad-74
Cell:90599 11683

PUBLIC NOTICE

The general public are hereby informed that SMT. NUNE VARA LAXMI, W/O SRI. NUNE NARSING RAO Aged about: 45 years, Occupation: HoseWife, R/o House No.3-102-19, Brundavan Colony, Chengicherla Village, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098 has approached M/s Shriram Finance Ltd, SHAMSHABAD Branch Hyderabad for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to SMT. NUNE VARALAXMI, W/O SRI. NUNE NARSING RAOand no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY
All that the Plot No.16 South Part, in Survey No.39 Part Admeasuring 125 Square Yards or 104.5 Square Mtrs., Out Of 250 Sq. Yds., Situated at Chengicherla Village, Under Boduppal Municipal Corporation, Medipally Mandal-Malkajgiri District Telangana stateand bounded by:

Boundaries of property:
NORTH: PLOT NO.16, NORTH PART, SOUTH : SURVEY NO.39 PART, EAST: PLOT NO. 17, WEST : 33' WIDE ROAD

For B,Rajashekar raju, The Lawyers,
Advocate
HNO: 12-24 nehru colony Residency
Shadnagar, rangareddy dist
Mobile : 9849415189

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : PAGADALA YADAIAH, **CHENNAREDDY GUDEM , MANCHAL MANDAL, RANGAREDDY DIST – 501506**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **IBRAHIMPATNAM - 48**

I, PAGADALA YADAIAH **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	JCJ CUM AMM at Ibrahimpatnam	13/2019 CC NO.475/2019	Pending	353, 504, 506, 212 IPC, PS :MANCHAL
2	Addl. Junior Civil Judge cum XVI Addl. Metropolitan Magistrate	66/2019CC NO.477/2019	Pending	186, 506 IPC, PS : MANCHAL
3	Addl. Junior Civil Judge cum XVI Addl. Metropolitan Magistrate	105/2020 CC NO.640/2021	Pending	447, 427, 504, 506, 109 r/w 34 IPC, PS : MANCHAL
4	Addl. Junior Civil Judge cum XVI Addl. Metropolitan Magistrate	143/2020CC NO.385/2021	Pending	447, 427, 506, 109 r/w 34 IPC, PS : MANCHAL
5	Ranga Reddy District court	358/2022	Pending	420, 406, 504, 506 IPC and SEC 3(1)(r), 3(1) (f), 3(2) (Va) SC & ST POA Act 2015 – ACP IBRAHIMPATNAM PS :MANCHAL
6	NILL	361/2023	Pending	447, 427 IPC and 39 PDPP Act Issued notice U/S 41A CRPC – PS: ABDULLAPUR

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
PAGADALA YADAIAH

తాళం వేసిన ఇంట్లో చోరీ

- ఐదు తులాల బంగారం, రూ.50 వేల నగదు ఎత్తుకెళ్లిన దుండగలు
- చేవెళ్లల్లోని గుండాలలో ఘటన

నవతెలంగాణ-చేవెళ్ల

తాళం వేసి ఉన్న ఇంటి నిందితులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండాల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..గుండాల గ్రామానికి చెందిన తిప్పని మల్లారెడ్డి దంపతులు మధ్యాహ్నం సమయంలో ఇంటికి తాళం వేసి పొలం వద్దకు వెళ్లారు. ఇదే అదనుగా భావించి గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి చొరబడ్డారు. బీరువాలోని ఐదు తులాల బంగారం, 50వేల నగదు ఎత్తుకెళ్లారు. సాయంత్రం సమయంలో పొలం నుంచి తిరిగి వచ్చి చూసే సరికి దొంగతనం జరిగిన విషయాన్ని గుర్తించారు. వెంటనే చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ప్రదీప్ కుమార్ సిబ్బందితో వెళ్లి ఘటనా స్థలాన్నికి క్లూస్ టీంతో చేరుకుని పరిశీలించారు. పూర్తి వివరాలను బాధితులు మల్లారెడ్డి, అతని సతీమణి అమృతలను అడిగి లిఖితపూర్వక ఫిర్యాదును తీసుకున్నారు. ఈ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కేసీఆర్ హయంలోనే తెలంగాణ అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య



నవతెలంగాణ-షాబాద్

సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతోందనీ, కష్టపడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని రాబందుల చేతిలో పెట్టొద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం అంతారం, కేసారం, కక్కులూర్, సర్దార్ నగర్, కుర్వగూడ, బోడంపహాడ్, మన మర్రి, అప్పారెడ్డిగూడ గ్రామాల్లో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే అసైన్ భూములను పట్టా భూములుగా చేస్తామన్నారు. 18 ఏండ్లు నిండిన ఆడబిడ్డలకు రూ.3 వేలు ఇస్తామన్నారు. కళ్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్‌కు ఓటేస్తే, గోస పడుతారని సూచించారు. మూడు గంటల మాత్రమే కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ ఫలాలు అందాలన్నా మళ్లీ కారు గుర్తుకు ఓటేసి అధికారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు గోపాల్‌నాయక్, ఎంపీటీసీలు కరుణాకర్‌రెడ్డి, వనితా, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, యాదమ్మ, సంశ్రీరాంరెడ్డి, మమతజీవన్ రెడ్డి, స్వరూపానర్సింహులు, సంధ్యారాణి మల్లిఖార్జున్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కుమ్మరి దర్శన్, నాయకులు రమేష్ యాదవ్, ముఖంఖాన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను గెలిపించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల ఎమ్మెల్యేగా కాలే యాదయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్‌లోని సింగపూర్ టవర్, లక్ష్మి కాలనీ, ఆదర్శ నగరలో బీఆర్ఎస్ మున్సిపల్ మండల నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాటా ్లడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మ గోపాలరెడ్డి , గుడి మల్కాపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్ కన్నా, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కె.గోపాల్, కౌన్సిలర్లు చంద్రమౌళి, సంతోష్ రాథోడ్, శ్వేతా పాండురంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ విఠలయ్య, మాజీ సర్పంచ్ లచ్చ య్య, మాజీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ యాదగిరి, కో-ఆప్షన్ సభ్యులు మహమూద్, నాయకులు చంద్రయ్య, రఘునందన్‌రెడ్డి, సలీం, మధు, జయానంద్, శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, విజయ్, శ్రీనివాస్, మణికంఠ, శంకరయ్య, రమేష్, జనార్ధన్, వినోద్, తుల్జారాం, రాజు తదితరులున్నారు.

కాంగ్రెస్‌వన్నీ బూటకపు మాటలే..

- కర్నాటకలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ తెలంగాణ రాష్టంలో ఏం చేస్తుంది?
- తెలంగాణ రాష్టానికి నిధులు ఇవ్వని ప్రధాని మోడీ
- మరోసారి తెలంగాణ రాష్టంలో బీఆర్ఎస్‌దే అధికారం
- మహేశ్వరం గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి







నవతెలంగాణ-కందుకూరు

కర్నాటకలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో ఏం చేస్తారు? కాంగ్రెస్‌వి అన్ని బూటకపు మాటలేననీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు మండలంలోని మాదాపూర్, కోలన్‌గూడ, గుమ్మడవెల్లి, ఆకుల మైలారం, మీర్ ఖాన్ పేట్, అన్నోజిగూడ, గూడూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు చాలా కీలకమైనవి, ప్రజలు బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎన్నో పథకాలను అమలు చేస్తున్న కారు పార్టీ ఇటువైపు ఉంటే.. ఎన్నికలు సమీపించగానే ప్రజల ముందుకు వచ్చి మొసలి కన్నీరు కార్చే కాంగ్రెస్, బీజేపీ మరో వైపు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు అనుసరిస్తుంటే, కేవలం మూడు నుంచి నాలుగు గంటలు వ్యవసాయ కరెంటు ఇస్తున్న కర్నాటక మోడల్‌ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం దివాళా కోరు మాటలకు నిదర్శనమన్నారు. సాధ్యం కానీ హామీలిస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మరో వైపు సందర్భం దొరికిన ప్రతీ సారి తెలంగాణపై విషం చిమ్ముతున్న మోదీ వైఖరిని కూడా అర్థం చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు తెలంగాణలో అభివద్ధి, సంక్షేమం చేసింది కేసీఆరేనని, ఇకముందు చేయబోయేది కూడా కేసీఆరేనని స్పష్టం చేశారు. కేసీఅర్‌ను ముఖ్యమంత్రిగా చేసు కోవాలన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, నిరుపేదలకు అండగా ఉంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలన్నారు. రైతులకు కల్పిస్తున్న బీమా సౌకర్యం మాదిరిగానే ఇతరులకు ఐదు లక్షల కేసీఆర్ బీమా సౌకర్యాన్ని కల్పించబోతున్నామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు సన్న బియ్యం, ప్రతీ పేద మహిళలకు నెలకు రూ.3 వేలు, రూ.400 లకే గ్యాస్ సిలిండర్, అసరా పింఛన్ రూ.5016కు పెంచబోతున్నట్టు వివరించారు. అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కాట్టాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అసైన్డ్ భూములు ఉన్న రైతులకు పట్టా భూములు పూర్తి హక్కులను కల్పిస్తామన్నారు. స్థానికంగా ఏర్పాటయ్యే వివిధ పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు అభించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. మహే శ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, ఎస్సీ ఎస్టీ మాజీ సభ్యులు చికమద్రి నర్సింహా, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు జయేందర్, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు లక్ష్మినరసింహరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, సొసైటీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.





ప్రజల ఆశీర్వాదంతో మరోసారి అసెంబ్లీలో అడుగు పెడతా

- ఇ.ప్రట్నం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ, కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మరోసారి అసెంబ్లీలో అడుగుపెట్టి, నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన టీడీపీ, కాంగ్రెస్‌కు చెందిన వారు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేశ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 15 ఏండ్లుగా నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటూ, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్టు చెప్పారు. 10 ఏండ్ల కాలంలోనే సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు లబ్ది దారులందరికీ నేరుగా అందజేసినట్టు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయమనీ, ఇంబ్రహీంపట్నంలో ప్రజల ఆశీర్వాదంతో మరోసారి అసెంబ్లీలో అడుగుపెట్టి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో కొంగర శేఖర్‌రెడ్డి, నూకం రాజు, పూజారి కృష్ణ, ఎండీ అబెద్, బీ.స్వామి, ఎం షహీద్, చిందం ఐలయ్య, జీ.ప్రభా కర్ తదితరులు చేరారు.ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ మొద్దు సికిందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంకు ఇందిరా, జిల్లా నాయకులు కందాల శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరక్టర్ ఎండి జానీ పాషా, గ్రామా ధ్యక్షులు పున్నం రాము, జీఎంపీఎస్ చైర్మెన్ చిందం జంగయ్య, నాయకులు కొంగర సత్తిరెడ్డి, చింత పట్ల రమేష్‌గౌడ్, ఆర్ల రవి, గడ్డం అశోక్ గౌడ్, ముద్దమోనీ శ్రీనివాస్ గౌడ్, మొద్దు నరేందర్ రెడ్డి, మొద్దు మధుకర్ రెడ్డి తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
శనివారం | నవంబర్ 18 2023 | www.navatelangana.com





బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని జంషెడ్పూర్, రాంపూర్, కట్టేపాడ్, తండా గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పార్టీ మేనిఫెస్టోను అమలు చేస్తాం
- వికారాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్





నవతెలంగాణ-ధారూరు

అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ అని పార్టీ అధికారం రాగానే పార్టీ మేనిఫెస్టోను అమలు చేస్తామని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ధారూర్ మండలం కేరెల్లి, కొండాపూర్ కుర్దు, బాచారం, యబ్బనూర్ గ్రామంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఎడ్ల బండి ర్యాలీతో ప్రసాద్ కుమార్‌కు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ..సోనియా గాంధీ మిగులు బడ్జెట్‌తో తెలంగాణను ఇస్తే కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చాడని, పుట్టబోయే బిడ్డ నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరిపై 1,25,000 అప్పు భారం మోపాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండర్ రూ. 500 ఇస్తామని పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను ప్రజలకు తెలిపారు. చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమాన్ని విస్మరించిన గత పాలకులు



- ఐదేండ్లలో గణనీయమైన ప్రగతి సాధించాం
- పథకాలు కొనసాగాలన్నా కొత్తవి తేవాలన్నా బీఆర్ఎస్ రావాలి
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి







నవతెలంగాణ-పెద్దేముల్

60 ఏండ్ల పాలనలో రైతులకు, కాంగ్రెస్ పట్టించుకోలేదని, చరిత్ర మర్చిపోతే మళ్లీ తాండూర్ ప్రజలు ఆగమవుతారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దేముల్ మండల పరిధిలోని గోట్లపల్లి, ధారునివాగు తాండ, ఒంటి మామిడి తాండ, జయరాం తండా, గిర్మాపూర్, హన్మాపూర్ గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగడంతో పాటు సాయం పెరగాలన్నా, కొత్తవి తేవాలన్నా, బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. ఐదేండ్లలో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదని, బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ రాజు గౌడ్, పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు, సర్పంచుల సంఘం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, సర్పంచులు బల్వంత్ రెడ్డి ,పాండు నాయక్, మాజీ సర్పంచులు ప్రకాష్, రమేష్, ఎంపీటీసీ ప్రవీణ్ పటేల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నేతలు నరేష్ రెడ్డి, శుబ్లీ, రాం రెడ్డి, చిన్నారెడ్డి, రామ కాంత్, వెంకట్, డివై.ప్రసాద్, వివిధ గ్రామాల కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి పిల్లిగుండ్ల బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని పిల్లగుండ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌రే చెందిన నాయ కులు శుక్రవారం నాయకులు సుభాష్ యాదవ్, కొండల్ రెడ్డిల ఆధ్వర్యంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు వారికి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారు గొల్ల విఠల్, ఎర్ర రాజు, గొల్ల రాజు, లక్ష్మీ నారాయణ, లక్సీమాన్‌చారి, మల్లయ్య, అజం అలీ, గౌసోద్దీన్, అక్తర్, బెంగరి నర్సింలు, గౌం డ్ల ఆంజనేయులు తదితర నాయకులున్నారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తా సైనికుడిలా పనిచేసి పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా మాజీ మంత్రి ప్రసాద్ కుమార్‌ను గెలిపించుకుంటామని వారు ధీ మా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ ముజాఫర్



నవతెలంగాణ-ధారూరు

కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌ను గెలిపిస్తామని ఆశభావం వ్యక్తం చేశారు. మండలం కొండాపూర్, కుర్దు, ఎబ్బనూర్, గ్రామాల్లో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు ప్రచారంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ప్రజలు మరువరు



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ సతీమణి సబితా ఆనంద్

నవతెలంగాణ-ధారూరు

వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ చేసిన అభివృద్ధి పనులు ప్రజలు మరచిపోరని ఎమ్మెల్యే సతీమణి సబితాఆనంద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లిపూర్, హరిదాసుపల్లి గ్రామాలలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్ర మంలో జడ్పీటీసీ సుజాతవేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమా పార్వతి రాజునాయక్, మహిళా నాయకురాలు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు



- ఎంపీటీసీ నర్సింహారెడ్డి

నవతెలంగాణ-కోట్‌పల్లి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తుందని బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో కాంగ్రెస్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి వికారాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని గడపగడపకూ ఎన్నిక ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు రవీంద ర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్నాథ్‌రెడ్డి, నాయకులు రాచిరెడ్డి, రాంచందర్‌రెడ్డి (టిల్లు) సంజీవయ్యగౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రత్నయ్యగౌడ్,బీసీసెల్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మోహిన్, రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపిద్దాం రాష్ట్ర ప్రగతికి తోడ్పడుదాం



- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ

నవతెలంగాణ-మియాపూర్



బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపిద్దాం-రాష్ట్ర ప్రగతికి తోడ్పడుదామని శేరిలింగంపల్లి అభ్యర్థి గాంధీ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ చంద్రనాయక్ తండా, సర్వే ఆఫ్ ఇండియా, అయ్యప్ప సొసైటీ, సాయినగర్, మెగాహిల్స్, హరిజన బస్తీ, సాయినగర్ తండా, అరుణోదయ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వ చ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిం దన్నారు. జరిగిన అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలు తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తున్నదని అన్నారు. మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తానని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

'వడ్డెర సమస్యలపై నిరంతరం పోరాటం'



నవతెలంగాణ-చందానగర్

వడ్డెర సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నట్టు ఆ సంఘం నాయకులు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వడ్డెర జేఏసీ కమిటీ సమావేశం శుక్రవారం చందానగర్ డివిజన్ దీప్తిశ్రీ నగర్‌లో నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం జేఏసీ చైర్మన్ పల్లపు యాదయ్య, వైస్ చైర్మన్ ముద్దంగుల మల్లేష్, వైస్ చైర్మన్ జరిపేటి ఈశ్వర్, ముఖ్య సల హాదారు శివ రాత్రి యాదయ్యలు మాట్లాడుతూ వడ్డెరలు అంతా ఏకతాటిపైకి రావాలన్నారు. వడ్డెరల సమస్యల పరిష్కారానికి జేఏసీ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కమిటీ కో-కన్వీనర్లు కొమ్మరాజుల రవికుమార్, వల్లేపు మాధవరావు, సంపంగి మల్లేష్, కమలాపూర్ తాయప్ప, కమిటీ సభ్యు లు ఓర్సు వెంకటేశ్వర్లు, రాజా రవి, ఎల్లారావు, గండయ్య, వెంకట్, లింగప్ప, సాంబన్న, హనుమంతు, మల్లేష్, ప్రశాంత్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి భారత్ వికాస్ పరిషద్ ఆర్యబట్ట బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని కొండాపూర్ రాఘవేంద్ర కాలనీ, గోల్డెన్ తులిప్ కాలనీ లోని సాంస్క్రీటి కాలేజ్‌లో జూనియర్ విభాగంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో కొత్తగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. 8వ తరగతి విద్యార్థి సాయిరాజ్, 7వ తరగతి విద్యార్థి విఠల్ రెడ్డిలు ఫస్ట్ ప్లేస్‌లో నిలిచారు. సీనియర్స్ విభాగంలో గచ్చిబౌలి డైమండ్ హిల్స్‌లోని శ్రీ విజయభారతి హై స్కూల్‌లో పదోతరగతి చదివే విద్యార్థులు సంధ్యగుప్తా, బి. విక్రమ్‌లు మెదటి ప్లస్‌లో నిలిచారు. ఈ పోటీలో శేరిలింగంపల్లి మండలంలోని మొత్తం 9 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు.

కాంగ్రెస్‌కే గ్యారంటీ లేదు.. ఇక పథకాలకు ఉందా?

- సాఫ్ట్‌వేర్ కంపెనీలలో యువతకు 10 వేల ఉద్యోగాలు
- ఎన్నికల ప్రచారంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి హామీ

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదు వాళ్ళు ఇచ్చే పథకాలకు గ్యారెంటీ ఉందా అని, ఐదేండ్లకోకసారి గ్రామాల్లోకి వచ్చి కల్లబొల్లి కబుర్లు చెప్పే వాడిని నమ్మి మోసపోవద్దని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్, కొత్తగూడెం, పీర్లగూడెం, బాటసింగారం, జాఫర్‌గూడ, మజీద్ పూర్, గుంతపల్లి, ఇనాంగూడ, లష్కర్ గూడ, గండి చెర్వు తదితర గ్రామాలలో ప్రచారం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారంటీ లేని పథకాలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మొద్దని సూచించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కంపెనీలతో పది వేల మంది యువతకు ఉపాధి లభించిందన్నారు. అర్హులైన పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలాన్ని అందజేసి వాటికి పట్టాలు ఇప్పించే బాధ్యత తనదేనన్నారు. బాటసింగారం లాజిస్టిక్ పార్కులో భూములు కోల్పోయిన రైతులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లతశ్రీ గౌరీశంకర్ చారి, కొర్ర లావణ్య రాధాకృష్ణ, పారిజాత శేఖర్, ఎంపీటీసీ సీక సాయికుమార్‌గౌడ్, సహకార సంఘం వైస్ చైర్మన్ నార్లకొండ మల్లమ్మ జంగమయ్య, నాయకులు కోట వెంకట్‌రెడ్డి, బి.జంగయ్యయాదవ్, జైపాల్ రెడ్డి, మహారాజు, భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్, ధన్‌సాగర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, గోపగోని శ్రీశైలంగౌడ్, ఎడ్ల మహేందర్ ముదిరాజ్, రాజారాం చారి, చక్రపాణిగౌడ్, అల్లి బాలరాజ్‌యాదవ్, లింగంగౌడ్, కొత్త కిషన్ గౌడ్, నోముల కృష్ణ, ధనుంజయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని రాగన్నగూడలో శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలిక పరిధిలోని అన్ని కేంద్రాలలో బూత్ లెవల్ అధికారులు ఓటర్ స్లిప్పులను పంఫిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలు కోహెడ 197 నుండి 204 వరకు, తొర్రూరు 209 నుండి 213 వరకు, మునగనూరు 214 నుండి 218 వరకు, బ్రాహ్మణపల్లి 219 నుండి 220 వరకు, ఇంజాపూర్ 221 నుండి 226 వరకు, తుర్కయంజాల్ 227 నుండి 233 వరకు, రాగన్నగూడ 234 నుండి 242 వరకు కమ్మగూడ 243 నుండి 249, వరకు మొత్తం 72 పోలింగ్ కేంద్రాలు కలవన్నారు. ఇట్టి పోలింగ్‌కి సంబంధించిన ఓటర్ స్లిప్పులు సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ పంపిణీ చేస్తారని వివరించారు.

అదే విధంగా పురపాలక సంఘ పరిధిలో ఓటింగ్ శాతాన్ని పెంచు టకు, ఓటు హక్కు వినియోగంపై అవగాహనా కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాల్‌రాజ్, (బీఎ ల్ఓలు) నాగమణి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ టీఎన్జీఓస్ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీని గెలిపించాలని కోరుతూ గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు, బూత్ ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీని బంఫర్ మెజారిటీతో గెలిపించాలి

- కార్పొరేటర్ హమీద్ పటేల్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీని బంఫర్ మెజారిటీతో గెలిపించాలని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. డివిజన్ పరిధిలోని మాదాపూర్ విలేజ్, ఆంధ్ర బస్తీ, కుమ్మరి బస్తీ, వినాయక నగర్ కాలనీలలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని, వేరే ఏ పార్టీకి ఓటు వేసిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సెక్రటరీ జె. బలరాం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మమత, మల్లెల శ్రవణ్ యాదవ్, మల్లెల రాజు యాదవ్, ఎన్. రూపారెడ్డి, గౌరీ, సిల్వర్ కుమ్మరి శ్రీనివాస్, కిరణ్, సిల్వర్ కుమ్మరి రాకేష్, రవిగౌడ్, రవిశంకర్‌నాయక్, రజనీకాంత్, తిరుపతి పటేల్, గంగారాం యాదవ్, తిరుపతియాదవ్, అశోక్ సాగర్, మీనా భి, పర్వీన్, డా సుదర్శన్, సాయి శా మ్యూల్ కుమార్, సంధ్య, లావణ్య, మౌనిక, అంజలి, కవిత సలీం, అబ్దుల్ రెహమాన్, సోమరాజు, నాగేష్, బాబు, పూజ, సయ్యద్ ఉస్మాన్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

యువత మద్దతు బీఆర్ఎస్ పార్టీకే..

- చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



నవతెలంగాణ-చందానగర్

యువత మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందని చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని బీజేపీకి చెందిన శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ అర్జిఖ వంశీకృష్ణ, అతని అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. డివిజన్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎటు చూసినా అభివృద్ధే కనిపిస్తుందన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. మళ్లీ శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా గాంధీని గెలిపించాలని కోరారు. నాయకులు రాఘవరావు, రఘుప తిరెడ్డి, రవీందర్ రావు, లక్ష్మీనారాయణగౌడ్, జనార్ధన్‌రెడ్డి, గురుచరణ్ దూబె, పులిపాటి నాగరాజు, లక్ష్మారెడ్డి, ఓర్సు వెంకటేశ్వర్లు, ఖాన్, యూసుఫ్ పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం







- **కొత్తూరులో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఎన్నికల ప్రచారం**

నవతెలంగాణ-కొత్తూరు

షాద్‌నగర్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం మక్తగూడెంలో ప్రారంభమైన ఎన్నికల ప్రచార యాత్ర గూడూరు, పెద్దగుట్ట తండా, మల్లాపూర్ తాండ, రెడ్డిపాలెం, మల్లాపూర్, తాళ్లగూడ, అక్కి వేని గూడా, ఫాతిమాపూర్ మీదుగా తీగాపూర్ చేరుకుంది. గ్రామాల్లో మహిళలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రవేశపెట్టిన పథకాల అమలు వాటి ఫలాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటు షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. అధిక మెజార్టీ సాధనకై మీరంతా ముందుకు రావాలని ఓటర్లకు సూచించారు. బీఆర్ఎస్ గెలుపులో మీరంతా భాగస్వాములై అభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. రాష్ట్ర సంక్షేమం దృష్ట్యా మీరంతా బీఆర్ఎస్ పక్షాన నిలబడాలని సూచించారు. బీఆర్ఎస్ గెలుపు నల్లేరు మీద నడకేనని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, వైస్ ఎంపీపీ శోభ లింగం నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్, నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నవీన్ రెడ్డి, బాతుక దేవేందర్ యాదవ్, సర్పంచులు కాట్న రాజు, డి సత్తయ్య, రవి నాయక్, మైసగళ్ల రమాదేవి రమేష్, సీనియర్ నాయకులు వడ్డే బాలయ్య, 9 చిర్రా మధుసూదన్ రావు, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీలు చింతకింది రాజేందర్‌గౌడ్, జగన్ మోహన్ రెడ్డి, చేగుర్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ మున్నూరు పద్మారావు, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు కడల శ్రీశైలం, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, రైతు సమితి అధ్యక్షులు కళ్లెం నరసింహారెడ్డి, మక్తగూడ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు దయ్యాల పాండు, బీఆర్ఎస్ గూడూరు గ్రామ కమిటీ అధ్యక్షులు గుండు సురేష్, నేనావత్ గోపాల్ నాయక్, బి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ అంధకారమే

- **ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం**
- **అంజన్నను గెలిపించుకుందాం**
- **ఎంపీపీ వై రవీందర్ యాదవ్**

నవతెలంగాణ-కేశంపేట

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు సమస్యలతో సతమతమవుతూ అందాకారంలో మగ్గుతూ మళ్లీ చీకటి బతుకులు చవిచూడవల్సిందేనని ఎంపీపీ వై రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం కేశంపేట మండలం నిర్దవెళ్లి, లేమామిడి, బొదునంపల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బొదునంపల్లి గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని కండువా కప్పిపార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మోసపూరిత హామీలతో ప్రజలను మభ్య పెట్టెందుకు కల్లిబొల్లి కబుర్లు చెప్పుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రజలను కోరారు. ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అభివృద్ధి కోసం



ముఖ్యమంత్రి కేసీఆర్, షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి ముచ్చటగా మూడవసారి ఆంజన్నను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్షులు బడక శివ శంకర్, శివకుమార్ మహేష్, వంశీ రెడ్డి, అరుణ్ కుమార్, మల్లేష్, చంద్రశేఖర్, సాయికుమార్, మురళి, శ్రీకాంత్, రాఘవేందర్, కుమార్, విజయ్, హరీష్ కుమార్, సాయి, మధుకర్, లడ్డు, గణేష్, మనీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.





ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలి

- **స్లీపులను ఇంటింటికీ పంపిణీ చేయాలి**
- **బండ్లగూడలో ఓటింగ్ శాతాన్ని పెంచాలి**
- **కమిషనర్ శరత్ చంద్ర**
- **కార్పొరేషన్ అధికారులతో సమీక్షా సమావేశం**

నవతెలంగాణ-గండిపేట్

ఎన్నికల వీధులను సక్రమంగ నిర్వహించాలని కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర అధికారులను అదేశించారు. శుక్రవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంల్లో సాధారణ ఎన్నికల్లో భాగంగా ఓటర్ ఇన్ఫర్మేషన్ ఓటర్ స్లీపులు వీధులపై అధికారులకు అవగాహన కల్పించారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లీపులను బీఎల్ఓలు స్వయంగా ప్రతి ఇంటికెళ్లి అందించాలన్నారు. అందించిన పూర్తి వివరాలను బూత్ లెవల్ ఆఫీసర్ వద్ద ఉండాలన్నారు. మృతిచెందిన, మైగ్రేట్ అయిన ఓటర్ యొక్క సమాచారాన్ని సేకరించాలన్నారు. ఈ నెల 22 సాయంత్రం వరకు పూర్తి చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియల్లో భాగంగా ఆఫీసర్లకు ఎలాంటి బాధ్యత ఇచ్చిన తప్పని సరిగా చేయాలని ఆదేశించారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సెక్టోరల్ ఆఫీసర్లు, సూఫర్ వైజర్లు, బూత్ లేవల్ ఆఫీసర్లు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



మద్యం పట్టివేత..ఒకరు అరెస్టు

నవతెలంగాణ-తలకొండపల్లి

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ అధికారులు బెల్డ్ షాపులపై దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ భాగ్యనాత్ చౌహన్ తెలిపిన వివరాల ప్రకారం అమన్‌గల్ ఎక్సైజ్ శాఖ పరిధిలో బెల్ట్ షాపులపై దాడులు చేసినట్టు తెలిపారు. మండల పరిధిలోని వీరన్నపల్లిలో గణేశ్ అనే వ్యక్తి బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్టు గుర్తించి అతడి ఇంట్లో తనిఖీలు చేయగా 14 సీసాల బీరు బాటిళ్ల, ఏడు ఐబీ క్వార్టర్లు లభ్యమయ్యాయి. మద్యం సీజ్ చేసి అతడిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. అక్రమంగా మద్యం దాచినా, సప్లయి చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా అక్రమంగా మద్యం అమ్మినా, సప్లయి చేసినా 87126 58742, 9000571671లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



ముదిరాజులుకు బీఆర్ఎస్ ద్రోహం

- **ఇ.పట్నం నియోజకవర్గ ముదిరాజ్ సంఘం తీర్మానం**
- **ముదిరాజులంతా ఐక్యంగా ఉండాలి**

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజులను బీఆర్ఎస్ విస్మరించిందని, ఈ ఎన్నికల్లో ఓడించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘం నేతలు కావలి నర్సింహ్మా మాజీ ఎంపీటీసీ జయమ్మ, నూకం రాములు మాట్లాడారు. బీఆర్ఎస్‌కు కొందరు నేతలు తమ వ్యక్తిగతంగా మద్దతు తెలిపి ముదిరాజులంత మద్దతు తెలుపుతున్నారని తప్పుడు ప్రకటనలు చేసిన నేతలను పదవుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేసినట్టు వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిన ముదిరాజ కుల సంఘం నాయకులు స్వచ్ఛందంగా తమ రాజీనామా చేస్తే గౌరవంగా ఉంటుందని సూచించారు. సంఘం నాయకులతో సంప్రదించకుండా, ముదిరాజ్‌లకు సీట్లు కేటీయించని బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ముదిరాజులకు న్యాయంగా నాలుగు టికెట్లను ఇచ్చిందన్నారు. జీఓ15తో ముదిరాజులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. నిరుద్యోగులకు, ముదారాజ్ కులస్తులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈ సమావేశం రవణమోని లింగం అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేష్, రవీందర్, వినోద్, ధనుంజయ, గణేష్, బిక్షపతి తదితరులున్నారు.

ఎంజీఐటీ కాలేజీలో ఉచిత వైద్య శిబిరం

- **కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమెహన్‌రెడ్డి**

నవతెలంగాణ-గండిపేట్

ఆరోగ్యంపై దృష్టి పెట్టి ప్రతి ఆరు నెలలకోసారి పరీక్షలు చేయించుకోవాలని ఎంజీఐటీ ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గండిపేట్‌లోని ఎంజీఐటీ ఇంజనీరింగ్ కాలేజీలో విజయ డయోగ్నోస్టిక్ సెంటర్ క్లోన్ డెంటర్ అమెరికన్ లేసర్ కంటి నిపుణుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలున్న వేంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ బాల్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సాగర్
- హెచ్ఆర్‌డీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ
- ఓటు హక్కు వినియోగంపై వీధి నాటకం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సాగర్ ప్రజలకు సూచించారు. ఇబ్రహీంపట్నంలోని హెచ్ఆర్డి పాఠశాల విద్యార్థులచే ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఓటు హక్కు వినియోగం అనే అంశంపై ప్రదర్శించిన వీధి నాటకం అందరినీ ఆకట్టుకుంది. చిన్నతనంలోనే ఓటు హక్కును వినియోగంపై చేస్తున్న ప్రచారం అమోఘమని ప్రశంసించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని 100శాతం ఓటింగ్ అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ, పుష్పలత, మున్సిపల్ సిబ్బంది ప్రణవ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వైన్ షాప్ ఏర్పాటుకు అక్రమంగా నిర్మాణం

- ఏర్పాటు చేయొద్దని కాలనీ వాసుల డిమాండ్

నవతెలంగాణ-గండిపేట్



ప్రజాప్రతినిధులు, అధికారులు ఎన్నికల హడావీడిలో ఉంటే కొందరు అక్రమనిర్మాణాలు చేపడుతున్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారుల అండదండలతో కొందరు నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఓ పాఠశాల, కాలనీల మధ్య, నిత్యం జనం సంచారం చేస్తున్న ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటుకు అక్రమంగా నిర్మాణం చేపడు తున్నారు. ఈ విషయాన్ని బండ్లగూడ కమిషనర్, టౌన్ ప్లాన్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ విషయంపై బండ్లగూడలోని కృష్ణానగర్ కాలనీ వాసులు మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ మాట్లాడుతూ ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైన్ షాపు ఏర్పాటు చేయొద్దని నిర్మాణాన్ని వెంటనే ఆపాలని ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్నారని విమర్శించారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే నోటీసులిచ్చి వదిలేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కాలనీవాసులతో కలిసి పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రాజేంద్రనగర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా దుడ్డు అకాష్

నవతెలంగాణ-గండిపేట్



రాజేంద్రనగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ యూత్ యువజన తరుపున కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తామని ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనా దుడ్డు అకాష్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి యూత్ జిల్లా అధ్యక్షులు రవికాంత్ చేతుల మీదిగా నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్‌ను బలోపేతం కోసం తనపై నమ్మకం వచ్చి పదవి అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

మరోసారి అధికారంలోకి బీఆర్ఎస్ ఖాయం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



మరోసారి అధికారంలోకి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని చర్ల పటేల్ గూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అదోగతి పాలయ్యిందన్నారు. విద్యుత్ కోతలతో వ్యవసారంగం దివాలా తీసిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడం వల్ల వ్యవసాయ రంగం పూర్తిగా చేజారిపోయిందన్నాడు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా పచ్చని పంటలతో కలలాడుతుందని అన్నారు . విద్యుత్ కోతలు లేకుండా 24 గంటలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమేనని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం రవీందర్ గౌడ్ , ఆదిభట్ల మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పొట్టి శ్రీకాంత్, మున్సిపల్ కో ఆప్షన్ ఆబేదాబేగం, గుండ నరసింహ్మా, మహిళా నాయకురాళ్ల గజ్జెల లక్ష్మి, పప్పి, నాయకులు అశోక్, జగన్, బాలరాజు, రమేష్, డెంటల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల నాయకత్వంలోనే ఇబ్రహీంపట్నం సమగ్ర అభివృద్ధి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు జయలక్ష్మి
- ఇబ్రహీంపట్నంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కమ్యూనిస్టుల నాయకత్వంలోనే సమగ్ర అభివృద్ధి సాధించిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు జయలక్ష్మి అన్నారు. ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసిన ఘనత కమ్యూనిస్టులకే దక్కిందన్నారు. తాగునీరు కావాలన్నా, రోడ్ల విస్తరణ జరగాలన్న కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో జరిగిన మహా పాదయాత్ర కే ప్రభుత్వం తలవంచిందన్నారు. ప్రజలను దోచుకొని దాచుకున్న డబ్బుని పాలక, ప్రతిపక్ష పార్టీలు ఈ ఎన్నికల్లో వెదజల్లుతున్నాయని చెప్పారు. ఆ డబ్బులు తీసుకొని కమ్యూనిస్టులకే తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యలపై పోరాడాలంటే కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కవిత, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష, రామకృష్ణ రెడ్డి, నాయకులు నర్సింహా, పంది జంగయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధికి మళ్లీ పట్టం కట్టాలి



- బండ్లగూడలో రోడ్డు షో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు
- ప్రజల అశీర్వాదంతో మళ్లీ వస్తా
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

బీఆర్ఎస్ సర్కారు చేస్తున్న అభివృద్దే తమను మరోసారి గెలిపిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం గండిపేట్ మండలం బండ్లగూడ కార్పొరేషన్‌లో మేయర్ మహేందర్‌గౌడ్, అధ్యక్షులు గోకరి సురేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్యకర్తలతో కలిసి రోడ్డు షో నిర్వహించారు. కార్యకర్తలు, నాయకలు పెద్ద ఎత్తున బైక్, కారు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాల్గోవసారి గెలిపిస్తే రాజేంద్రనగర్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. ఓట్ల కోసం వస్తున్న కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలను చిత్తుగా ఓడించాలన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గం గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. ఆరు



గ్యారంటీల పేరుతో అభివృద్ధి జపం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థిని నమ్మవద్దన్నారు. కార్యక్రమంల్లో మేయర్, డిప్యూటీ మేయర్, బీఆర్ఎస్ నాయకులు సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు సాగర్, అనితావేంకటేష్, పద్మావతి పాపయ్య, చంద్రశేఖర్, మాలతినాగరాజు, సహకార సంఘం చైర్మెన్ రాందాస్, నాయకులు డైరెక్టర్లు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలు మార్పు కోరుకుంటున్నారు







- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఆమనగల్ మండలంలో విస్తృత ప్రచారం
- ఆరు గ్యారంటీలు పక్కా అమలు చేస్తామని హామీ

నవతెలంగాణ-ఆమనగల్

బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఇబ్బందులు ఎదుర్కన్న ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని శెట్టిపల్లి, గౌరారం, కోనాపూర్, రాంనుంతల తదితర గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పూటకో పథకంతో మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్న ప్రజలు వారిని నమ్మే స్థితిలో లేరని వారు ఎద్దేవా చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, రైతు రుణమాఫీ, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి ఇలా చెప్పుకుంటూ పోతే గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఏఒక్కటి అమలు కాలేదని వారు చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామని వారు హామీ ఇచ్చారు. రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు పెట్టుబడి సాయం, బీమా సౌకర్యం, వద్ధులకు, వికలాంగులకు వితంతువులకు, ఒంటరి మహిళలకు, ఇందిరమ్మ పింఛన్లు, వివాహిత మహిళలకు నెలనెలా రూ.2,500 లు చేయూత, ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాల భర్తీ తదితల సంక్షేమ పథకాలను కాంగ్రెస్ అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్, సర్పంచ్ వెంకటేశ్వర్లు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, విక్రం, అలీం, నాసర్, ఉపసర్పంచ్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ పెంటమ్మ, నాయకులు వెంకట్ రావు, వెంకటయ్య, నరసింహ, సాయిలు, శ్రీను, నరసింహ, అంజయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగురడం ఖాయం





- బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమనగల్ కడ్తాల్ మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందుతారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వెళ్తున్న తనను ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తోట గిరి యాదవ్, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, నాయకులు ఎనుముల రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ దశరథ్ నాయక్ ఇంటింటి ప్రచారం

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ కు మద్దతుగా కడ్తాల్ మండల కేంద్రంలో జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, ఉపసర్పంచ్ శారదా పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు తరలిరావాలి'



నవతెలంగాణ-తలకొండపల్లి

ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మండల పరిధిలో వెల్జాల్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాటాడ్లడుతూ ఆదివారం 19న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన జరగబోయే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు మహిళలు పెద్ద ఎత్తున్న వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కల్వకుర్తి అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. నాలుగో సారి ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్‌ని గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జూలపల్లి సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చంద్రయ్య, బాల కుమార్ గౌడ్, బుచ్చయ్య అశోక్, మాజీ సర్పంచ్ రాములు, గంజి శ్రీను, కటికెల శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ సుధాకర్, యాదయ్య యాదవ్, గణేష్ యాదవ్, సుల్తాన్, శ్రీశైలం, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ వెళ్తు బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బలుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి శ్రీ గుర్క జైపాల్ యాదవ్ మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, నరేందర్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, వార్డు సభ్యులు యాదయ్య, విజయ్ కుమార్, దస్తగిరి (గౌస్) ప్రొద్దుటూరు రాజు, పరందాములు, గోవర్ధన్‌గౌడ్, బుచ్చయ్య సుల్తాన్, రమేష్ యాదవ్, సుధాకర్, చెన్నకేశవులు, వెంకటయ్య యాదవ్, సంపత్ కుమార్, లింగం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని దేవునిపడకల్ నుంచి 50 మంది కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కుమ్మరి శంకర్, ఓరుగంటి వెంకట్‌రెడ్డి దేవునిపడకల్ ఉప సర్పంచ్ రాజమోని తిరుపతి, పడకల్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ ఎంపీటీసీ కడమోని రవి, అంబటి లింగయ్య, అంబటి రమేష్ రాజమోని జంగయ్య, బక్కి స్వామి, మద్దూర్ సత్యం, జలా జంగయ్య, కనుగుల మల్లేష్, వార్డ్ మెంబర్స్ కనుగుల రవి, గుంటి గణేష్, అంబటి వెంకటేష్, అంబటి తుమ్మల ఆంజనేయులు, గుంటి రమేష్, పద్మ ఆంజనేయులు, అంబటి శ్రీను, కడమోని బాలరాజ్, ఏడ్ల రాజు, మల్లేష్, కుమార్, మల్లేష్, శ్రీరాములు, చిరంజీవులు, రమేష్, మల్లేష్, ఏడ్ల మహేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే వికలాంగులకు భరోసా



- కల్వకుర్తి తాలూకా బీఆర్ఎస్ కన్వీనర్ మల్లికార్జున్
- బీఆర్ఎస్ దివ్యాంగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-ఆమనగల్

బీఆర్ఎస్‌తోనే వికలాంగుల కుటుంబాలకు భరోసా కల్గిందని కల్వకుర్తి తాలూకా బీఆర్ఎస్ వికలాంగుల ఐక్య వేదిక కన్వీనర్ మల్లికార్జున్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికలాంగుల ఐక్య వేదిక ఆధ్వ ర్యంలో శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్ పట్టణంలో జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లికార్జున్ హాజరై మాట్లాడారు. వికలాంగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. జైపాల్ యాదవ్‌ను మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా పంపాలని ఆయన వికలాంగులకు సూచించారు. ఈసందర్భంగా ఆమనగల్ కడ్తాల్ తలకొండపల్లి మాడ్గుల మండలాల్లో విస్తృతంగా పర్యటించి బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారం చేపడతామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వికలాంగుల ఐక్య వేదిక నియోజకవర్గస్థాయి సీనియర్ నాయకులు, ఆయా మండలాల కన్వీనర్లు చెన్నకేశవులు, టి.మల్లేష్, శ్రీశైలం, వాలి నాయక్, సురేష్, రమేష్ నాయక్, శ్రీను, అల్వాల్, మద్దూరి రమేష్, శ్రీను నాయక్, గీత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-పరిగి

మండల పరిధిలోని ఖుదావద్‌పూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాటలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. జమున మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో వీరి పాత్ర ముఖ్యమైందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిలు, రవి, రజని, సుప్రజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాకొండలో ఘనంగా బాలల దినోత్సవం



నవతెలంగాణ-దోమ

నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలని అధిరోహించాలని పాఠశాల అధ్యాపకుల బృందం తెలిపారు. మండల పరిధిలోని రాకొండలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని, విద్యార్థులు బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. వారు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు సంస్కృతి సాంప్రదాబద్ధమైన కళను నేర్చుకోవాలన్నారు. బాల బాలికలు చదువుతోపాటు వివిధ రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు రాణించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిగి సబ్ జైలులో మెడికల్ క్యాంప్



నవతెలంగాణ-పరిగి

పరిగి సబ్ జైలులో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పరిగి ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది సహకారంతో మెడికల్ క్యాంపు శుక్రవారం నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ లో 50 మంది ఖైదీలకు సైఫిలిస్, హెచ్ఐవి, టీబి పరీక్షలు నిర్వహించారు. అనంతరం హెచ్ఐవి ఎయిడ్స్, ఇతర అంటూ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పరిగి ఐసిటిసి కౌన్సిలర్ శోభన, ఐసిటిసి ఎల్‌టి శివప్రసాద్, చంద్రశేఖర్, ఎస్‌టిఎల్ నరేందర్, ఎస్‌టిఎస్ గోపాల్, పిపిఎం రంగారెడ్డి జోన్‌అశోక్, సబ్‌జైలు సిబ్బంది, అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ శివరాజు, హెడ్ వార్డర్ సుధాకర్, విశ్వనాథరావు, వార్డర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ల్యాండ్

నవతెలంగాణ-పరిగి

కొడంగల్ నియో జకవర్గ పర్యటనకు శుక్రవారం వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవం త్‌రెడ్డి హెలి కాప్టర్ పరిగిలో ల్యాండ్ అయింది. ఈ సం దర్భంగా డీసీసీ అధ్య క్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కొడంగల్‌లో ప్రచారానికి వెళ్లిపోయారు.





జోరుగా గడ్డం ప్రసాద్ కుమార్ ప్రచారం











నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో ర్యాలీలు చేపట్టి, అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆరు గ్యారంటీలకు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలకు ప్రజలకు చెప్పారు. తనను మరోసారి గెలిపించాలని కోరారు. అలాగే పలు గ్రామాల్లో గడ్డం ప్రసాద్‌కుమార్ కూతురు అనన్య ప్రచారం నిర్వహించారు.

తిరిగి సొంత గూటికి తాండూరు గంజ్ హమాలీలు

- కాంగ్రెస్‌ను వీడి మళ్ళీ వారం రోజుల్లో బీఆర్ఎస్ లో చేరిన హమాలీ కార్మికులు
- కాంగ్రెస్ మాయ మాటలకు మోసపోయాం
- మాలాగే మోసపోయి ఆగం కాకండి
- గంజ్ హమాలీల ఆవేదన



నవతెలంగాణ-తాండూరు

తాండూరు గంజ్ అసోసియేషన్ హమాలీలు తిరిగి శుక్రవారం పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో సొంత పార్టీ బీఆర్ఎస్‌లోకి చేరుకున్నారు. గత వారం బీఆర్ఎస్‌ను వీడిన హమాలీ కార్మికులు మళ్ళీ వారం రోజుల్లో తరువాత శుక్రవారం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల 'మాయ మాటలు నమ్మి మోసపోయాంమని వేరేవాల్లు మాలాగా కాంగ్రెస్ మాటలు నమ్మి ఆగం కాకండి' అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ చారి, బంట్వారం సుధాకర్, ఎంపీటీసీ ప్రవీణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండలంలో పోలీసుల కవాతు





నవతెలంగాణ-ఆమనగల్

అసెంబ్లీ ఎన్నికలను పు ర స్కరించుకుని శుక్రవారం సాయంత్రం కడ్తాల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రా మాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. కడ్తాల్ సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ ఐ హరిశంకర్ గౌడ్ నేతృత్వంలో కడ్తాల్, వంపుగుడ, చెల్లంపల్లి, సాలార్‌పూర్, రేఖ్యా తండా, మక్తమాధారం, న్యామతాపూర్, రావిచేడ్ తదితర గ్రామాల్లో స్థానిక పోలీసు లతో పాటు సీఆర్పీఎఫ్ దళం, ఏఆర్ సిబ్బంది కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో స్థానికులను ఉద్దేశించి సీఐ శివ ప్రసాద్ మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎవరైనా మద్యం, డబ్బులు పంపిణీ చేస్తూ ప్రలోభాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

సమస్యాత్మక కేంద్రాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలి



- ఎన్నికల అబ్జర్వర్ చంద్రకాంత్ డాంగే

నవతెలంగాణ-కొత్తూరు

సమస్యాత్మక కేంద్రాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఎన్నికల అబ్జర్వర్ చంద్రకాంత్ డాంగే అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మండలంలోని సమసాత్మక కేంద్రాలను సందర్శించారు. ఇనుముల్ నర్వ పెంజర్ల, కోడిచెర్ల, మల్లాపూర్, గూడూర్, తీగాపూర్, కొత్తూరు పోలింగ్ కేంద్రాలను అధికారులకు తగిన సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, డిప్యూటీ తహసీల్దార్ జంగయ్య, ఎంపీడీవో శరత్ చంద్రబాబు, సీఐ శంకర్ రెడ్డి తదితరులున్నారు.

అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించేందుకు

కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలి

- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి, పగడాల యాదయ్యను మెజార్టీతో గెలిపించాలి
- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మనాయక్ జిల్లా అధ్యక్షులు కొర్ర శ్రీనివాస్ నాయక్
- జోరందుకున్న సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారం
- గ్రామగ్రామానా కదం తొక్కుతున్న కామ్రేడ్లు..









నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, పోరాటాల సారథి, ఎర్రజెండా ముద్దు బిడ్డ పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మ నాయక్, మాజీ ఎంపీపీ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కొర్ర శ్రీనివాస్ నాయక్ ప్రజలను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని లోయపల్లి, ఆరుట్ల, తిప్పాయిగూడ, తాళ్ళపల్లిగూడ గ్రామాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 15 ఏండ్లుగా అసెంబ్లీలో కమ్యూనిస్టులు లేకపోవడంతో, నియోజకవర్గంలో అభివృద్ధి జరుగలేదనీ, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చ జరగడం లేదన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చ జరుగాలంటే ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గోరెంకల నర్సింహ, ఆరుట్ల గ్రామ కమిటీ కార్యదర్శి పుల్లగళ్ళ గోపాల్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మారబుగ్గ రాములు, మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య, కొండిగారి బుచ్చయ్య, శాఖ కార్యదర్శిలు ముక్క వెంకటేష్, బుర్రి సుధాకర్, ఆడేపు వెంకటయ్య, సిద్ధగొని మహేష్, నాయకులు కాస మల్లేష్, ఈ.వెంకటయ్య, జే.శేఖర్, ఏ.అశోక్, లోయపల్లి మాజీ ఉపసర్పంచ్ బి.జానీ, మల్లేష్, జె.విజయ్, జీ.రాజు, ఆర్.నాగ రాజు, కే.శ్రీశైలం, మల్లేష్, ఉన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీంభరత్





నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీంభరత్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని పల్గుట, కందవాడ, నారాయణదాసుగూడ, ఎర్రోని కొట్టాల, మల్లారెడ్డిగూడ, అల్లవాడ, ఇక్కరెడ్డిగూడ, చన్‌వెళ్లి, కేసారం, గొల్లగూడ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. అవినీతి ప్రభుత్వానికి చెక్ పెట్టే సమయం ఆసన్నమైందనీ, ఆ దిశగా కాంగ్రెస్ కార్యకర్తలంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు, పెరిగిపోయాయని, దొరతనం పెరిగిపోయిందనీ వాటికి స్వస్తి పలకాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ కోసం ఈ ఎన్నికలు వచ్చాయని, ఎక్కడా పొరపాటు జరగకుండా ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓటు వేసేలా కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం మొత్తం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో అరాచక పాలనకు అంతం పాడుతూ ప్రజల తీర్పు ఉండాలని కోరారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను వివరించారు. సోనియా గాంధీ, రేవంత్‌రెడ్డి సూచించిన సూచనలను తెలియజేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఒక యుద్ధ సైనికుల్లా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ కె.రామస్వామి, ఎం ప్రభులింగం, సర్పంచ్‌లు బండారు శైలజాఆగిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, రమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండలాధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్‌గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, పెంటయ్యగౌడ్, చేవెళ్ల ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఓబీసీఎల్ ప్రెసిడెంట్ సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు బల్వంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, ప్రభాకర్, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించాలి

- నోముల సర్పంచ్ పల్లాటి బాల్‌రాజ్



నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు భాగస్వాములు కావాలని నోముల సర్పంచ్ పల్లాటి బాల్‌రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నోముల గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతీ ఓటరు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింత క్రింది చక్రపాణి, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి గంట విజయ్, నాయకులు మంగళారం రాములు, చింతక్రింది జంగయ్య, పల్లాటి శ్రీనివాస్, చింతక్రింది వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి
- ఆరుట్లలో వివిధ పార్టీల వారు కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగర వేస్తామని కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన వారు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి ప్రతి ఒక్కరికీ భవిషత్ ఉంటుందన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో మద్దెల గోపాల్, లాలగారి గణేష్, లొంగారి భాస్కర్, ఎండీ.ఇమ్రాన్, నూకం రాజు, లక్ష్మన్, మద్దెల శేఖర్‌గౌడ్ చేరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండలాధ్యక్షులు కావాలి బుగ్గ రాములు, గ్రామ శాఖాధ్యక్షులు రావుల భాషా, గుడ్డిమల్ల చంద్రయ్య, మాదగొని జంగయ్య గౌడ్, అంతటి రాజు గౌడ్, మార సురేష్, వస్పరి కుమార్, పంబల శివకుమార్, లాలగారి శ్రీకాంత్, సాతీరి ఎల్లేష్, తదితరులు ఉన్నారు.

యువకుడు అదృశ్యం



నవతెలంగాణ-షాబాద్

యువకుడు అదృష్యమైన ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ యాదయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన సొన్నాయిల ఆకాష్ (15) పదోవ తరగతి చదువుతున్నాడు. గత మూడు రోజులుగా కనపడటంలేదని, బందువుల వద్ద, స్నేహితుల వద్ద వెతికినా ఆతని ఆచూకీ లభించలేదు. అయితే గ్రామ సమీపంలో పెద్ద గుంతలో దూకాడని అనుమానించి రెండు రోజులుగా ఎన్డీఆర్ఎఫ్ బృంధంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఎంత వెతికినా ఆచూకి లభించకపోవడంతో గుంతలో దూకాడా లేక ఎక్కడికైనా పారిపోయాడా అని తెలియాల్సి ఉంది. ఆకాష్ ఆచూకీ లభిస్తే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

కేటీఆర్ కేటు మాటలకు ప్రజలే బుద్ధి చెబుతారు

- 111 జీఓ ఎత్తివేశామనడం పచ్చి అబద్ధం..
- నోటిమాటలు కాదు లిఖితపూర్వక ఉత్తర్వులు జారీచేయాలి
- గతంలో జీవోను అడ్డుపెట్టుకుని గెలిచారు
- చెరువు చుట్టూ ఉన్న రైతులకు కన్నీళ్లే మిగిల్చారు
- మోత్కుపల్లి గ్రామ సర్పంచ్ కోర్డుటీ రత్నం

నవతెలంగాణ-మొయినాబాద్



గత శాసనసభ ఎన్నికల్లో గెలిచిన ఆరు నెలల్లో111 జీఓ ఎత్తివేస్తామని మాయ మాటలు చెప్పి నియోజకవర్గ ప్రజలను మోసం చేసి ఎమ్మెల్యేగా కాలె యాదయ్య, సీఎంగా కేసీఆర్ గద్దెనెక్కరని మోత్కుపల్లి గ్రామ సర్పంచ్ కోర్డుటి రత్నం అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి కేటీఆర్ బాహాటంగా జీఓ 111 ఎత్తివేశామని, సవరించామని అసత్య ప్రచారాలు చేశారు. జీఓను ఎత్తివేస్తే ఐదేండ్లలో ఎత్తివేసినట్లైతే నోటిమాటలు తప్ప, అధికారికంగా లిఖితపూర్వక ఉత్తర్వులు ఎందుకు జారీ చేయలేదని ప్రశ్నించారు. సవరిస్తే వాటి ఆధారాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కోర్టులో జీఓ ఆఫీడివిటిని దాఖలు ఎందుకు చేయలేదని నిలదీశారు. అలాగే మండలంలోని మోత్కుపల్లి, చందనగర్, అప్పోజీ గూడా, చిలుకూరు, జనవాడ, మియాఖాన్ గడ్డ చెరువు పరిసర ప్రాంతాల్లో భూములున్న రైతుల భూములు బఫర్జోజోన్‌లో పెట్టి బీఆర్ఎెస్ ప్రభుత్వం కన్నీరే మిగిల్చారని అన్నారు. రైతులు భూములు అమ్ముకోకుండా వాళ్ళ అవసరాలు తీర్చుకోకుండా, పిల్లల పెండ్లీలు, చదువుల కోసం అప్పుల పాలై అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని బీఆర్ఎస్ ప్రభుతాన్ని ఓడించి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..





- గ్రామాల్లో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజల ఆదరణ
- బీఆర్ఎస్ వైఫల్యమే కాంగ్రెస్ వైపు ప్రజలు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు కోపంగా ఉన్నారనీ, అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ పెరుగుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు మండల సరస్వతిగూడ, అగర్మీయగూడా, లేమూరు, తిమ్మాపూర్, జబ్బార్‌గూడ, బేగంపేట, రాచులూరు, బైరగూడ, సాయిరెడ్డిగూడా, ముచ్చర్ల, ఊట్లపల్లి, దెబ్బడగూడ, కందుకూరు గ్రామాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు కేసీఆర్‌ను చీదరించుకుంటున్నారని ఆరోపించారు. గ్రామ గ్రామానా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మారథం పడుతున్నారని చెప్పారు. ఉద్యోగాల నియామకాలలో, ఒకే దఫా రుణమాఫీలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. సీఎం కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధి కారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చి, పూర్తి హక్కులు కల్పిస్తామని హామీనిచ్చారు. ఓటర్లు అందరూ కాంగ్రెస్ చేయ్యి గుర్తుకు ఓటేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బడంగ్‌పేట మేయర్ చిగు రింత పాజాత నరసింహరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయ కులు ఏనుగు జంగారెడ్డి, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సభావాత్ కృష్ణానాయక్, మాజీ సొసైటీ చైర్మన్ సరి కొండ మల్లేష్, ఎండి అఫ్జల్ బేగ్, నాయకులు ఇంద్ర కంటి రాకేష్‌గౌడ్, రాములుగౌడ్, జైపాల్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీంభరత్‌ను గెలిపించాలి

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామిన భీంభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కొండకల్ జనార్ధన్‌రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిర్మ రాజ్యంలోని బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చ లేదన్నారు. ఎమ్మెల్యేగా పామేనా భీంభరతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు వై. ప్రకాశ్‌గుప్తా, పార్టీ మైనార్టీల



మండలాధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, బలవంత రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నసిరుద్దీన్, ఎజాస్, తౌఫిక్, సర్తాజ్, బచ్చగొల్ల శ్రీశైలం, శశికాంత్, సింగపురం రామచందర్, పల్లె శంకర్‌పల్లి బద్దం కృష్ణారెడ్డి, సీహెచ్ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదేండ్ల పాలనలో ప్రతి ఒక్కరిపై రూ. 5 లక్షల అప్పు

- ఇందిరమ్మ రాజ్యం రావాలంటే చేతి గుర్తుకు ఓటు వేయండి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు





నవతెలంగాణ-ఆదిభట్ల

గడిచిన తొమిదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ బిడ్డపై రూ. ఐదు లక్షలు అప్పు చేసిందని కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిభట్ల మున్సిపాలిటీ గ్రామాలు కొంగర కలాన్, పటేల్‌గూడ మంగల్‌పల్లి, రాందాస్‌పల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.అనంతరం మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయడంలో విఫలమైందన్నారు. మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ పాశం లక్ష్మీపతిగౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దనీ, అరచేతిలో వైకుఠం చూపిస్తూ పేదవాడి బతుకులతో ఆటలాడుతున్న వారికి ప్రజలను ఓట్లు అడిగే హక్కులేదన్నారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు కాంగ్రెస్ గ్యారంటీలు పథకాలను అమలు చేస్తామన్నారు. ఓటర్లు చేయ్యి గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డిని మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు మెట్టు దామోదర్‌రెడ్డి, డొంకని కిశోర్, కుంటిమల్లి శ్రీనివాస్‌తో పాటు మరో 50 మంది కార్యకర్తలు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మెన్ కొత్త ఆర్థికప్రవీణ్‌గౌడ్, కౌన్సిలర్స్ మర్రి నిరంజన్‌రెడ్డి, కామాండ్ల యాదగిరి, కాంగ్రెస్ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు గౌని బాల్‌రాజ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ పొట్టి ఐలయ్య, మాజీ సర్పంచ్ భాస్కర్‌గౌడ్, గ్రామాధ్యక్షులు పాశం సురేందర్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ఎమ్మెల్యేకు కుటుంబ సమేతంగా స్వాగతం పలికిన చిక్కుడు గుండాలు

- ఇంటికి ఆహ్వానించి శాలువాతో ఘనంగా ఎమ్మెల్యేకు సత్కారం

నవతెలంగాణ-యాచారం



మండల పరిధిలోని కొత్తపల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి డాక్టర్ చిక్కుడు గుండాలు కుటుంబ సమ్మేతంగా స్వాగతం పలికారు. మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను ఇంటికి ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. తాను ఎమ్మెల్యే కిషన్ రెడ్డి గెలుపునకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే తాను పిలవగానే మా ఇంటికి రావడం తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. నాలుగోసారి ఎమ్మెల్యేగా కిషన్ రెడ్డి గెలవడం ఖాయమని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తాను ఎంతో శ్రమించి పనిచేశానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భాష, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

- మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామానికి చెందిన చాకలి శంకరయ్య ఇస్త్రీ షాపు రెండు రోజుల క్రితం కరెంట్ షార్ట్ సర్క్యూట్ గురై షాప్‌తో పాటు వస్తువులు ధ్వంసమైయ్యాయి. దీంతో శంకరయ్య కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్‌రెడ్డి ఆయనకు ఆర్థిక సాయం కింద రూ. 10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల కార్యదర్శి ఎర్ర గోపాల్, కిసాన్ సంఘం ఉపాధ్యక్షుడు డి చంద్రారెడ్డి, పామెన గ్రామ కమిటీ అధ్యక్షులు ఎ.రాజేందర్‌రెడ్డి, కావాలి వెంకటేష్, చేవెళ్ల మండల యూత్ ప్రధాన కార్యదర్శి దావల్ గారి కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుడూర్ సత్తయ్య, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు కావాలి బాబు, ముదిరాజ్, ఎర్రకృష్ణ, డి సుధాకర్ రెడ్డి, రఘు రెడ్డి, బ్యాగారి వినోద్, కొండని బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, నాయకులు ఎండీ.అఫ్జల్ బేగ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇతర పార్టీల నుంచి బైరగూడ సర్పంచ్ అందుగుల వాసవి రేఖ, నేదునూరు మాజీ సర్పంచ్ బి.మల్లయ్య, గంగుల నీకితారాకేష్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. ప్రజలు తమ వైపే ఉన్నారని గెలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే తమను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ ఆంజనేయులు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వరికుప్పల బాబు, నాయకులు ఇందిరకంటి రాకేష్‌గౌడ్, వార్డు సభ్యులు ఎగిరిశెట్టి నర్సింహా, గడిగే రాములు గౌడ్, సిల్వేరు పరమేశ్వర్, అంకగాళ్ల దర్శన్, ఎండి శైబాజ్ బేగ్ పాల్గొన్నారు.

నల్లచెరువు, అంతంపెట గ్రామాల్లో కాంగ్రెస్ ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ-మాడ్గుల

మండలంలోని నల్లచెరువు అంతంపేట గ్రామాలలో ఎంపీపీ గౌరవరం పద్మరెడ్డి , కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ అధ్వర్యంలో కాంగ్రెస్ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పద్మా రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, 6 గ్యారంటీ పథకాలుపై ప్రజలకు వివరించినట్టు చెప్పారు. కాంగ్రెస్‌తోనే ప్రజల జీవితాలలో మార్పు సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్, వడ్డేపల్లి నవీన్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోదాస్ వెంక టయ్యా, వార్డు సభ్యులు కట్ట జంగయ్యా , తిరుపతి రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంక టయ్యా యాదవ్,అంజి రెడ్డి, మాదవ రెడ్డి, బోదాస్ శ్రీశైలం, ఊట యాదయ్యా కాసు వెంకటేష్, వీరేశం మహేష్ జంగయ్యా తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే బీఆర్ఎస్ లక్ష్యం



- సర్పంచ్ శోభారాణి రాములు

నవతెలంగాణ-కోట్‌పల్లి

ప్రతి కుటుంబాన్నీ ఆదుకోవడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని సర్పంచ్ శోభారాణి రాములు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఒగ్లపూర్ గ్రామంలో తాండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గెలుపుకోసం సర్పంచ్ శోభారాణి రాములు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనను భారీ మెజార్టీతో మరోసారి గెలిపిస్తే తాండూర్ రూపు రేఖలు మారుస్తార న్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మీ ఆశీర్వాదమే రోహిత్ రెడ్డి గెలుపునకు పునాది



- ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

మీ ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మరోసారి గెలుపొందుతారని, ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో మరోసారి భారీ మెజారిటీతో రోహిత్ రెడ్డిని గెలిపించాలని రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూర్ మున్సిపల్ కేంద్రంలో వివిధ వార్డుల్లో ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆర్తి రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఆగం కావ్వొదన్నారు. తాండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఈ ప్రాంత బిడ్డ రోహిత్ రెడ్డికి మద్దతుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్, వైస్ చైర్మన్ దీపానర్సింలు, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా శ్రీనివాస్ చారి, మున్సిపల్ కౌన్సిలర్ సంగీతా ఠాకుర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



నవతెలంగాణ-కుల్కచర్ల

మండలం బొంరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థుల కట్టుబొట్టు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండవెల్కిచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెంటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్ ఎస్ఎంసీ చైర్మన్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు సూర్య, వెంకటయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలు తీరుద్దాం

- తెలంగాణ ప్రజలు కన్న కలలన్నీ నిజం చేద్దాం
- భారత చైతన్య యువజన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురం రామచంద్రయ్య



నవతెలంగాణ-తాండూరు రూరల్

రైతుల కష్టాలు తీరుద్దాం, తెలంగాణ ప్రజలు కలలన్నీ నిజం చేద్దా మని భారత చైతన్య యువజన పా ర్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి రామ చంద్రయ్య అన్నారు. శుక్రవారం పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. తాండూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటారు వారి ఓటును అమ్ముకోకుండా చెరుకు రైతు గుర్తుకు ఓటే యా లన్నారు. కార్యక్రమంలో భారత చైతన్య యోజన సంఘం నాయకులు ఉన్నారు.

మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తాం



- ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి



నవతెలంగాణ-కుల్కచర్ల /చౌడాపూర్

మాటిచ్చినట్లగా మండలాన్ని ఏర్పాటుచేశాం మరో అవకాశం ఇవ్వండి మండలన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్, వీరపూర్, మల్కాపూర్, బంగ్రంపల్లి, కిష్టంపల్లి, చిన్న మేగ్య తండా, నిర్సబ్ తండా, చాకల్‌పల్లి, కన్మాన్ కాల్వ, కొత్తపల్లి, పుర్సంపల్లి, మరికల్ పలుగ్రామాలలో శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రచారన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన గ్రామాల్లో తిరుగుతూ అందర్నీ పలకరించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం చౌడాపూర్‌ను మండలంగా ఏర్పాటు చేశామని మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గం లోని అన్ని మండలలలోనీ ఉన్న తండాలలో సేవాలాల్ గుడి నిర్మాణల కోసం ప్రభుత్వం నుండి తన నుండి సహాయం చేసి ప్రతీ తండాలో సేవాలాల్ గుడి నిర్మాణం చేస్తామని తండా వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర యూవ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, నియోజకవర్గం యూవజన విభాగం అధ్యక్షులు మధుసూదన్, జడ్పీటీసీ రాందాస్ నాయక్, మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ చిలుకల సత్యమ్మ, మండల యూవజన విభాగం అధ్యక్షులు మేగ్య నాయక్, పిఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి నర్సింహా, కో అప్షన్ సభ్యుడు జుబేర్, బీఆర్ఎస్ మండల యువనాయలు మఠం రాజశేఖర్, మందిపల్ వెంకట్, ఆయ గ్రామాల సర్పంచ్‌లు, వార్డుమెంబర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచార జోరు





- మరోసారి విజయ పతాకం ఎగిరేసేది 'పైలెటే'
- జడ్పీటీసీ సభ్యులు పి.ప్రమోదిని దేవి

నవతెలంగాణ-యాలాల

తెలంగాణలో ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతుంది. మూడోసారి గెలిపే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచార జోరును పెంచింది. అందుకోసం తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి, వారి కుటుంబ సమేతంగా మండలానికి, గ్రామానికి, ఒకరు చొప్పున కార్యకర్తలు, నాయకుల తో మమేకమై నిత్యం ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని చెన్నారం, బండమీదిపల్లి, పగిడిపల్లి, గ్రామాల్లో రోహిత్ రెడ్డి తల్లి, జడ్పీటీసీ సభ్యులు పి.ప్రమొదినీ దేవి ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. ఆమె మాట్లాడుతూ.. పేదల బతుకుల్లో వెలుగులు నింపేది బీఆర్ఎస్ అన్నారు. తాండూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పైలట్ రోహిత్ రెడ్డికి రెండోసారి పట్టం కట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం చెన్నారం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బసిరెడ్డితో పాటు ఇతరులు బీఆర్ఎస్‌లో చేరారు. జడ్పీటీసీ సభ్యులు ప్రమోదిని దేవి వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు సిద్రాల శ్రీనివాస్, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శివకుమార్, సర్పంచ్ సాయిలు, మహిళా కన్వీనర్ శకుంతల, నాయకులు అరవింద్ రెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



- రోహిత్ రెడ్డితోనే భవిష్యత్‌కు బాటలు
- బీఅర్ఎస్‌లోకి కాంగ్రెస్ కార్యకర్తలు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో శుక్రవారం వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితోనే తాండూరు భవిష్యత్‌కు బాటలన్నారు. 70 ఏండ్లుగా కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. యలాల మండలం నాగాసముందర్, రాఘవాపూర్, సంగాయి గుట్ట తండా, తాండూరు మండలం కోటబాస్పల్లి, పెద్దెముల్ మండలం జనగాం, బషీరాబాద్ మండల ఎకమై గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డబ్బులకు ఆశపడి కాంగ్రెస్‌లో చేరిన వారి రాజకీయ జీవతం సమాప్తమన్నారు. రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మా మద్దతు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికే



- కోటబాస్‌పల్లి యువనాయకుల

నవతెలంగాణ-తాండూర్ రూరల్

తమ మద్దతు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డికేనని మండలం కోటబాస్‌పల్లికి చెందిన యువకులు, మహిళలు అన్నారు. శుక్రవారం సర్పంచ్ నాగార్జున ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ...గతంలో ఎన్నడూ లేని విధంగా తాండూరు అభివృద్ధి కోసం రూ.16 వందల కోట్లు తెచ్చిన ఘనత తనదేనన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మరో మారు ఆశీర్వదించాలన్నారు. తాండూరును మరింత అభివృద్ధి చేసుకుం దామని అన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మొగులప్ప, కరణ్ కోట అశోక్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి





నవతెలంగాణ-నవాబుపేట్

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని చేవెళ్ల నియోజకవర్గం కాగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన జ్యోతి భీం భరత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిట్టిగిద్ద, చిట్టిగిద్ద స్టేషన్, దాతాపూర్, ఏక్ మామిడి, కేశవపల్లి, కేశపల్లి తండా, గ్రామాల్లో గడపగడప ప్రచారం నిర్వహించారు. ఆయనకు డప్పు చప్పులతో ప్రజలు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ..గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ రావాలన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మండలాధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, ఎగ్బాల్, వెంకటరెడ్డి, కొండల్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, శివప్రసాద్, ఆనందం, ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, రామకృష్ణ, మల్కయ్య పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జోరుగా సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారం







- ఉత్సాహంగా పాల్గొన్న కార్యకర్తలు
- పార్టీ అభ్యర్థికి అడుగడుగునా ఎర్రజెండాలతో నీరాజనం
- ఆప్యాయంగా ఓటర్లను పలకరించిన అభ్యర్థి పగడాల యాదయ్య



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సీపీఐ(ఎం) పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. శుక్రవారం చింతపట్లలో ప్రారంభమై నల్లవెల్లి, మాల్, కొత్తపల్లి, మేడిపల్లి, నాన క్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ద, సింగారం, నందివలపర్తి, చిన్న తుండ్ల గ్రామాలలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య ఎన్నికల ప్రచార ర్యాలీ కొనసాగింది. పార్టీ మహిళా కార్యకర్తలు అభ్యర్థికి కుంకుమ బొట్టుతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.సీపీఐ(ఎం) జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కళాకారుల పాటలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. స్వచ్ఛందంగా పార్టీ కార్యకర్తలు సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు కోసం ఓటర్లను పలకరి స్తూ ఎర్రజెండా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకూ ఎర్రజెండాలను చేత బూని బైకులతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్, కందుకూరి జగన్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు అమీర్పేట మల్లేష్, ఉడుతల జంగయ్య, ఎమ్మె ఐలయ్య, ఎమ్మె చంద్రయ్య, మస్కు అరుణ, మస్కు చరణ్, పిఎన్ఎం కళాకారులు గణేష్, శారదా, మహేందర్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలా.. అరాచకం చేసే వాళ్ళు కావాలా.. ప్రజలే తేల్చాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి చేసేవాళ్ల కావాలా..అరాచకం చేసే వాళ్ళు కావాలా..ప్రజలే తేల్చాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం రాత్రి యాచారం మండలంలోని మల్కీజ్‌గూడ, తక్కల్లపల్లితండా, తక్కలపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని అన్నారు. ప్రతి ఇంటింటికీ గులాబీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచాయని చెప్పారు. గత తొమ్మిదేండ్ల కాలంలో గ్రామాలలో చేసిన అభివృద్ధిని వివరించి, బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా పొందిన పథకాలను గుర్తు చేశారు. రానున్న రోజుల్లో చేయబోయే అభివృద్ధిని గ్రామాల ప్రజల దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. కొత్తపల్లి గ్రామంలో బొక్కల ఫ్యాక్టరీ గురించి అసెంబ్లీలో ప్రసంగించానని



తద్వారా మూతపడిందని ఆయన పేర్కొన్నారు. గ్రామం బఫ్ఫర్ జోన్‌కి దూరం ఉందని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో మన నియోజకవర్గానికే అత్యధిక దళిత బంధు ఇవ్వాలని సీఎం కేసీఆర్‌ను కోరగా, వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆయా గ్రామాలలో పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, జడ్పీటీసీ చిన్నోళ్ళ జంగమ్మ ప్రధాన కార్యదర్శి భాష, సర్పంచులు ఎండి హబీబుద్దిన్, జగదీష్ నాయక్, కంబాలపల్లి సంతోష, ఎంపీటీసీ సుమలతమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, పార్టీ సీనియర్ నాయకులు చిక్కుడు గుండాలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్

నవతెలంగాణ-మాడ్గుల



నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్కపల్లి, బ్రాహ్మణపల్లి, మాడ్గుల, సంద్రాల్లగడ్డ తండా, తొడేలుగుండు తండా, అవురుపల్లి గ్రామాల్లో సిబ్బందితో కలిసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ తనిఖీల్లో బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కె.యాదయ్య అనే వ్యక్తి పరిమితికి మించి మద్యం నిల్వ ఉంచినట్లు గుర్తించి అతనిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. సదరు వ్యక్తి నుంచి ఐ.బీ బ్రాండ్‌కు చెందిన 180 ఎమ్ఎల్ 50 బాటిళ్లు, ఓ.సి బ్రాండ్ కు చెందిన 180 ఎమ్ఎల్ 21బాటిళ్లు, ఓ.సి బ్రాండ్ కు చెందిన 90 ఎమ్ఎల్ 65 బాటిళ్లు మొత్తంగా 18.63 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. అదే విధంగా ఆయా మండలాల పరిధిలోని రైస్ మిల్లులు, గోదాంలను తనిఖీ చేసి, నిర్వహకులకు ఎన్నికల కోడ్ నిబంధనలు క్షుణ్ణంగా పరిశీలించినట్టు తెలిపారు. ఎవరైన ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మసులుకుంటే ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.